


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 05 జూన్ 2025

పేజీలు - 10




2లో

# ఎందుకో.. జాప్యం!

- అడుగు ముందుకు పడని టిడ్కో గృహాలు
- మౌలిక వసతులు కల్పించినా ఆసక్తి చూపని లబ్ధిదారులు
- కడపలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించిన ఎమ్మెల్యే మాధవీరెడ్డి, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు వాసు
- జిల్లాలో 5440 ఇళ్ల నిర్మాణాలు పూర్తి
- అర్ధాంతరంగా ఆగిపోయిన 4400 గృహాల నిర్మాణం
- శిథిలావస్థకు చేరుకుంటున్న అపార్ట్మెంట్లు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

పేదలు, మధ్యతరగతి ప్రజలు సొంతింటి కల నిజం చేసుకోవాలని కళ్లు కాయలు కాసేలా ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. కానీ వారి నిరీక్షణ ఫలించడం లేదు. గత వైసీపీ ప్రభుత్వం టిడ్కో గృహాల నిర్మాణం, పంపిణీపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించింది. నిర్మాణం పూర్తి చేసుకున్న ఇళ్లను కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. ఫలితంగా రూ.కోట్ల ప్రజాధనం వృధాగా పోయింది. అనాలోచితం నిర్ణయాలతో పూర్తయిన టిడ్కో గృహాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. అయితే తిరిగి టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి రావడంతో ప్రభుత్వం ఇటీవల టిడ్కో గృహాపై ఒక స్పష్టమైన ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మేరకు గృహాలు పూర్తయ్యాయి.. ఎక్కడెక్కడ పంపిణీకి అవకాశం ఉంది వంటి వాటిపై అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు. వాటిని వెంటనే పంపిణీ చేస్తామని తెలిపారు. కడప జిల్లాలో 5440 ఇళ్ల నిర్మాణాలు పూర్తయినట్లు తెలుస్తోంది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్నా టిడ్కో ఇళ్ల విషయంలో అడుగు ముందుకు పడలేదు. వివరాల సేకరణ పేరుతో కాలయాపన జరుగుతోంది. పంపిణీపై స్పష్టత లేదు. కడపలో ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు) ఇటీవల టిడ్కో ఇళ్ళ సమీపంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిచ్చి పనులు పూర్తి చేయించారు.

## ఆటోమేషన్ కిచెన్‌లను..

# ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**సెంట్రల్ మోడల్ కిచెన్ నిర్మాణ పనుల పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆటోమేషన్ సెంట్రల్ కిచెన్స్ (మోడల్ కిచెన్)ల ద్వారా రాష్ట్రానికే ఆదర్శవంతంగా నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు అవుతున్న ఆటోమేషన్ సెంట్రల్ కిచెన్స్ (మోడల్ కిచెన్) నిర్మాణ పనుల పరిశీలనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం కడప నగర పాలక బాలుర ఉన్నత పాఠశాల (మెయిన్స్)లో మోడల్ కిచెన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ... మిగతా 2పేజీలో




# వెన్నుపోటు దినం!

- జిల్లావ్యాప్తంగా వైసీపీ నిరసనా ర్యాలీలు
- అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో వైసీపీ శ్రేణుల ఆందోళనలు
- పులివెందులలో ఎంపీ అవినాష్,కడపలో డీసీఎం, మేయర్ నాయకత్వం

**కడప,ప్రతినిధి-మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు దినం పేరుతో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు దిగింది. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా వైసీపీ నేతలు ర్యాలీలు, నిరసనా ప్రదర్శనలు చేపట్టారు. పులివెందులలో ఎంపీ వైయస్.అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా కడపలో మాజీ డీసీఎం ఎస్.బి.అంజాద్‌బాష, మేయర్ సురేష్‌బాబు సారధ్యంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. అదేవిధంగా ప్రొద్దుటూరులో ఆపార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు రామప్రసాద్‌రెడ్డి, మైదుకూరులో వైసీపీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ ఎస్.రఘురామిరెడ్డి, బద్వేల్‌లో ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎర్రగుంట్లలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళనలు సాగాయి. కడపలో వెన్నుపోటు దినం పేరుతో బుధవారం నిర్వహించిన భారీ నిరసన ర్యాలీలో పాల్గొన్న కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు, వైసీపీ కార్యకర్తలు పాల్గొని తమ నిరసన తెలియచేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని.. చేసిన మోసాలను ..మిగతా 2పేజీలో

## ఎన్నిజన్మలెత్తిన నాయకుల, కార్యకర్తల రుణం తీర్చు కోలేను

8లో

**ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



# వెన్నుపోటు దినం!

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతూ ఈ ర్యాలీ నిర్వహించారు. వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు నిరసన నిరసన ర్యాలీ జరిగింది. అనంతరం నేతలు మాట్లాడుతూ.. హామీలు అమలు చేయటానికి నాది బాధ్యత అని చెప్పి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ప్రజలకు బాండ్ పేపర్లు ఇచ్చారు. ఆ బాండ్ పేపర్లు ఏమి చేయాలి ఎక్కడ పెట్టుకోవాలి అని ప్రజలు నిలదీస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రజలు ప్రశ్నస్తున్నారు. చంద్రబాబు చేసిన మోసం అర్ధమయ్యి జగన్ ను ఎందుకు ఓడించామని బాధపడుతున్నారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా జగన్‌ను మళ్లీ ఎప్పుడు గెలిపించుకుందామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇంటిదగ్గరకు వచ్చి రేషన్ అందించే వాహనాలను తీసివేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి రెండూ లేవు. సంవత్సర కాలంగా రెడ్ బుక్ రాజ్యాంగం తప్ప రాష్ట్రంలో ఏమి జరగలేదు. ఐఏఎస్, ఐపీఎస్ లు అనే తేడా లేకుండా అందరిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారు..చేసిన మోసాలపై మెమోరాండం ఇద్దామని వస్తే ఎమ్మార్వో సెలవు పెట్టి వెళ్ళిపోయాడు..రాబోయే కాలంలో వచ్చేది వైసీపీ ప్రభుత్వమే..తప్పు చేసిన ఏ అధికారిని నాయకుడిని వదిలేది లేదు.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు, కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు మండల అధ్యక్షులు జిల్లా, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు వారి కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, రైతులు, విద్యార్థులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు, కడప నియోజక వర్గం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆటోమేషన్ కిచెన్‌లను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)



సంబందిత పాఠశాలలో ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కోసం ఏర్పాటు చేస్తున్న మోడల్ ఆటోమేషన్ సెంట్రలైజ్డ్ కిచెన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు మధ్యాహ్న భోజనం ఎలా నిర్వహిస్తున్నారనే విషయాలను అడుగుతూ అక్కడి వంటగది సౌకర్యాలను పరిశీలించారు. సరుకులు, వంట చెరుకు, వంట గ్యాస్ తదితర వంట నిర్వహణకు అయ్యే ఖర్చు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రానికే ఆదర్శనీయంగా ఏర్పాటవుతున్న సెంట్రలైజ్డ్ మోడల్ కిచెన్ సెంటర్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మోడల్ కిచెన్, నిర్వహణ పనులను అత్యంత ప్రాధాన్యతతో నూతన విద్యాసంవత్సరం తరగతులు ప్రారంభం నాటికి త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో షంశుద్దీన్, ఆగ్రోస్ డిఎం జోయల్ విజయ్ కుమార్, హౌసింగ్ పీడి రాజా రత్నం, ఎస్ఎస్ఏ, సంబందిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో కాలుజారి వ్యక్తి మృతి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని కొండపేట గ్రామానికి చెందిన పాలకొలను బాలవేంకటరెడ్డి (62) బుధవారం పనుల నిమిత్తం పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా మధ్యలో ఉన్న తెలుగు గంగ ప్రధాన కాలువను దాటి ఇంటికి చేరుకునే సమయంలో స్టెప్స్ నుండి దిగేటప్పుడు కళ్ళు తిరిగి పడి కాలవలో దొర్లుకుంటూ నీటిలో పడిపోయాడు నీటిలోకి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడు మృతుడు తెదేపా పార్టీకి కీలక వ్యక్తిగా పనిచేశాడు. మృతునికి ఇద్దరు కుమారులు 'ఒక కుమార్తె వున్నారు. మృతి చెందడం వల్ల కుటుంబం వీధిన పడింది కావున ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు కొండపేట గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

# ఎందుకో..జాప్యం!

(కడప బ్యూరో- మేజర్‌న్యూస్)

పట్టణ ప్రాంతాల్లోని పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయాలని రాష్ట్రంలో ఏపీ టౌన్ షిప్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీ టిడ్కో) ఇళ్ల నిర్మాణాలను తెలుగుదేశం ప్రభుత్వం 2014-19 లో చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 88 పట్టణ ప్రాంతాల్లోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలోని 163 ప్రాంతాల్లో జీ౦3 విధానంలో 2,62,212 టిడ్కో ఇళ్లను ఆ ప్రభుత్వం నిర్మించింది. ప్రస్తుతమున్న నగరాలు, పట్టణాలకు సమీపంలో అనువైన ప్రాంతాల్లో నిర్మితమైన ఈ అపార్ట్మెంట్లు సరికొత్త పట్టణాలను తలపించేలా ఉన్నాయి. వీటిని లబ్దిదారులకు అందజేయాలని చంద్రబాబు అనుకుంటున్న తరుణంలో 2019లో ఎన్నికల కోడ్ రావడంతో వీటి పంపిణీ నిలిచి పోయింది. టిడ్కో ప్రాజెక్టులో చంద్రబాబు ప్రభుత్వం మొత్తం 3,13,832 ఇళ్ల నిర్మాణం చేయాలని భావించింది. మూడు కేటగిరీల్లో ఇళ్ల నిర్మాణం తలపెట్టారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిడ్కో ఇళ్ల నిర్మాణంతో లక్షల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఎంపిక చేసుకున్న కేటగిరీలో ఇల్లు మంజూరు చేశారు. 300 చదరపు అడుగుల ఇల్లు నిర్మాణానికి లబ్దిదారుడు డిపాజిట్ రూ.500 చెల్లిస్తే చాలు. 365 చదరపు అడుగుల ఇల్లు కోసం రూ.50 వేలు, 430 చదరపు అడుగుల ఇల్లు కోసం రూ.లక్ష డిపాజిట్ చెల్లించాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం, లబ్ధిదారుడి బ్యాంకు రుణంతో 300 చదరపు అడుగుల ఇళ్లు 1.43 లక్షలు, 365 చదరపు అడుగుల ఇళ్లు 44 వేలు, 430 చదరపు అడుగుల ఇళ్లు 74 వేలు మొత్తం 2.62 లక్షల ఇళ్ల నిర్మాణాలను చేపట్టినట్లు అప్పట్లో ప్రకటించారు. కడప జిల్లా పరిధిలో జమ్ములమడుగు, కడప, ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల ప్రాంతాలలో 9800 గృహాల నిర్మాణం ప్రతిపాదించి అందులో 5440 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో కడప నగరపాలక సంస్థ పరిధిలో 2492 గృహాలు, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో 144, జమ్మలమడుగులో 1440 గృహాలు, ఎర్రగుంట్లలో 1580 గృహాల నిర్మాణం చేపట్టారు. ఇందులో చాలా వరకు నిర్మాణాలు పూర్తయ్యాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఆ ఇళ్లపంపిణీ, కేటాయింపు కార్యక్రమం ఆగిపోయింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచి నాలుగేళ్లకు పైగా పూర్తయిన ఇళ్లను సైతం లబ్దిదారులకు ఇవ్వలేదు. ఆసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేయలేదు. మరి కొన్ని చోట్ల అర్ధాంతరంగా నిలిపివేశారు. దీంతో పలు చోట్ల పూర్తయిన పక్కా భవనాలు సైతం నిర్వహణ లేక పిచ్చిమొక్కలు మొలిచి పాడుపడ్డాయి. కడప వంటి ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయి. ప్రొద్దుటూరు పట్టణంలో 72 ఎకరాల్లో టిడ్కో ఇల్ల నిర్మాణము చేపట్టారు. మొదటి దశలో 912 ఫ్లాట్లకు లబ్ధిదారులు తమ వాటా డబ్బులు దాదాపు రూ.1.18 కోట్లను చెల్లించారు. వైసీపీ ప్రభుత్వం రాగానే టిడ్కో ఇళ్లను రద్దుచేసింది. దీంతో నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. పూర్తయిన ఇళ్లను తీసుకునేందుకు కూడా లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. అయితే మౌలిక వసతులు కల్పించకుండా పూర్తయిన అపార్ట్మెంట్లకు వారి పార్టీ రంగులు వేశారు. తాగునీరు, రోడ్లు తదితర కనీస వసతులు కూడా కల్పించకపోవడంతో లబ్దిదారులు ఆ ఇళ్లు మాకొద్దు అనే పరిస్థితికి తీసుకొచ్చారు. డిపాజిట్లు వెనక్కి ఇవ్వాలని పట్టు పట్టారు. కానీ గత ప్రభుత్వం పెద్దగా స్పందించలేదు.

### విచారణ పేరుతో కూటమి ప్రభుత్వం కాలయాపన.. కడపలో అన్ని మౌళిక వసతులు..

కాగా..టిడ్కో ఇళ్ల నిర్మాణ దశలు, పంపిణీపై ప్రస్తుత ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. కడప లో లబ్దిదారులను ఎంపిక చేసినా.. వారికి ఎందుకు పంపిణీ చేయలేదు అంటూ ప్రభుత్వ పెద్దలు ఆరా తీశారు. ప్రొద్దుటూరులో వివిధ దశల్లో ఆగిపోయిన ఇళ్ల నిర్మాణంపై కూడా జిల్లా అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది. పూర్తయిన వాటిని త్వరలోనే లబ్దిదారులకు అందజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ మౌలిక వసతులు కల్పించకపోవడం లబ్ధిదారుల పెద్దగా ఆసక్తి చూపడం లేదు. మరో వైపు విచారణ పేరుతో కూటమి ప్రభుత్వం కూడా కాలయాపన చేస్తూనే ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తున్నా టిడ్కో ఇళ్ల విషయంలో అడుగు కూడా ముందుకు పడలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికే శిథిలావస్థకు చేరుకుంటున్న పక్కా గృహాలు ఇంకా జాప్యం చేస్తే మరింత అధ్వాన్నంగా తయారవుతాయని చెబుతున్నారు. కనీస మౌలిక వసతులు కల్పించాలని వారు కోరుతున్నారు. ఈ టిడ్కో ఇళ్లకు తాగునీరు, డ్రైనేజీ, ఎస్టీపీ, విద్యుత్ సదుపాయం, రోడ్లు వంటి వసతులను ప్రభుత్వం పూర్తి స్థాయిలో కల్పించక పోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు) కడప టిడ్కో ఇళ్ళకు మౌళిక వసతులు కల్పించారు. కోట్లరూపాయలు ఖర్చు చేసి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించారు. అయితే వీటి పంపిణీకి సంబంధించి ఎందుకో జాప్యం జరుగుతోంది. జిల్లాలోని కడప, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల ప్రాంతాల్లో కేటాయింపులు పూర్తయ్యాయని ప్రొద్దుటూరులో మాత్రం లబ్ధిదారులు ఆసక్తి చూపటం లేదని అధికారులు చెబుతున్నారు. అయితే పంపిణీ పూర్తయిన ప్రాంతాల్లో లబ్ధిదారులు ఎందుకో వాటిని స్వాధీనం చేసుకోవడం లేదని తెలుస్తోంది.

# రెడ్ బుక్కు రాజ్యాంగం పక్కనబెట్టి పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

### సూపర్ సెక్స్ పథకాలలఅంటూ ప్రజలను మోసం చేసికూటమి ప్రభుత్వం ఏర్పాటు..
### ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎద్దేవా



**బద్వేల్, మేజర్‌న్యూస్:**రెడ్ బుక్కు రాజ్యాంగం పక్కనబెట్టి పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి. బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎద్దేవా చేశారు. కూటమి ప్రభు త్వం ఏర్పడి సంవత్సర కాలపరిది అయినప్పటికీ నేటి వరకు ప్రజలకు ఇచ్చిన హామీ నెర వేర్చడంలో విఫలమయ్యారు అని మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేర కు వైసిపి నాయకులు జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినముగా ప్రకటించి భారీ ర్యాలీ నిర్వ హించారు. అందులో భాగంగా బద్వేల్ పట్టణము నందు వైయస్సార్సీపి నాయకులు పట్టణంలోకి నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు అభిమానులు ప్రజలు భారీగా చేరుకొని బుధవారం వెన్నుపోటు దినం కార్యక్రమం భారీ ర్యాలీ ని బద్వేల్ సిద్దోటం రోడ్డు లోని వైయస్సార్ విగ్రహం నుండి ఆయనకు పూల మాల వేసిన అనంతరం ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా దినం ర్యాలీ ని ప్రారంభించారు ప్రధాన రహదారి వెంబడి వైఎస్సార్సీపీ కార్యకర్తలు భారీగా చేరుకొని రెడ్డి బుక్కు రాజ్యాంగం నశించాలి పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్సీ రా గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడతు పేద ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి మోసపూరితంగా వారి నుంచి ఓట్లు వేయించుకొని సంవత్సర కాలమైన అమ్మ ఒడి విద్యా దీవెన కొత్త పింఛన్లు. 45 సంవత్సరాలు నిండిన మహిళలకు పింఛ ను అదేవిధంగా నిరుద్యోగ భృతిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లోకేష్ పవన్ కళ్యాణ్ ప్రగాల్బాలు పలికి నేటికీ సంవత్సర కాలమైన ఒక్క పథకం కూడా అమలు చేయకపోవడం కొత్త రేషన్ కార్డులు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ రేపు మర్నాడు ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీలే తప్ప ఆచరణ లేదని ప్రజలను మోసం చేయడమేనని వారికి వారే సాటి అన్నారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పి మంజూరుకు లేని పోని నిబంధనలు పెట్టి ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. వెన్నుపోటు దినం కార్యక్రమానికిబద్వేల్ నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు. మున్సి పాలిటీ చైర్మన్. జడ్పీటీసీలు .సర్పంచులు ఎంపీటీసీలు.వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఏడు మండలాల నుండి భారీగాతరలి రావడం జరిగింది. ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సీఐ పర్యవేక్షణలో అర్బన్ ఎస్సై సత్యనారాయణ పోలీస్ సిబ్బందితో భారీ ర్యాలీ వెంబడి పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పర్యవేక్షించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని ఆర్డీవో కార్యాలయంలో నిధులు నిర్వహిస్తున్న ఏవో. బద్వేల్ ఎమ్మార్వో ఉదయ్ భాస్కర్ రాజుకు అర్జీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్ . బద్వేల్ జెడ్పిటిసి పోలి రెడ్డి.మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు. రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు ఆదిత్య రెడ్డి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎలక్షన్లకు ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలని 147 రకాల వాగ్దానాలను చెప్పడం ఏ ఒక్కటి అమలు చేయకపోవడం. కేవలం మాటలతోనే ఒక సంవత్సరం కాలం గడిచిపోయింది ముఖ్యమంత్రి చంద్రబాబు గారు .పవన్ కళ్యాణ్ గారు. బిజెపి వారు ఇప్పుడు. ప్రజలకు ఏమి సమాధానం చెప్పలేక ప్రజలను వెన్నుపోటు పొడవడం జరిగిందని ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరూ కూడా మోసపోయాం అని తెలుసుకున్నారని. జగనన్న ముఖ్యమంత్రి కాకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని రాష్ట్ర ప్రజలు అందరూ భావిస్తున్నారు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సుపరిపాలనకు నాంది పలికిన రోజు జూన్ 4

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు : మారెడ్డి లతారెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో జూన్ 4 చరిత్ర సృష్టించిన రోజని, ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని, ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు అని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి మా రెడ్డి లతా రెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా అన్నారు. ఈ సందర్భంగా బుధవారం టిడిపి కార్యాలయంలో హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి, చరిత్ర సృష్టించిన రోజు సందర్భంగా టిడిపి నాయకులకు కార్యకర్తలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు జూన్ 4 అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనా థుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు ఈరోజు అన్నారు. ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత గా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం అన్నారు. ప్రజల ఆశలు, ఆకాం క్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టిసంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నా మన్నారు. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంచేపడుతుందన్నారు. ఈ కార్య క్రమంలో తూగుట్ల సిద్దారెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, సిద్దయ్య, పెంచ లయ్య, భాస్కర్ రెడ్డి, ఖాసీం వల్లి తుగుట్ల. రాజా మేకల. విజయ్ భాస్కర్ లింగాల. విశ్వనాథ్ రెడ్డి జెండమను బాబా ఫకృద్దీన్ కదిరి.గంగాధర్ రెడ్డి, కంభల్లే. గంగాధర్ రెడ్డి కొమ్ము. అమర్నాథ్ షేక్. సమద్ సాతుపాటి. పెంచలయ్య బాబాఖాలీద్ ,జనసేన పార్టీ సయ్యద్. ఉమర్, షరీఫ్, అబ్దుల్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటల సాగులో సాంకేతికత

## ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్ రెడ్డి



వల్లూరు, మేజర్న్యూస్ : తక్కువ పెట్టుబడితో పంట సాగులో నూతన సాంకేతికతను వినియోగించుకుని రైతులు అధిక లాభాలు అర్జించాలని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి రైతులకు సూచించారు, బుధవారం తోళ్లగంగన్నపల్లి గోటూరు గ్రామల్లో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పంటల సాగులో ప్రధానంగా విత్తన ఎంపికలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, తక్కువ నీటితో సూక్ష్మ నీటి ద్వారా నీటితడులు అందించడం సాగులో సాంకేతికత డ్రోన్ల సహాయంతో ఎరువులు పురుగు మందుల పిచికారి చేయడం వంటి వివరాలను తెలిపారు, వర్షపు నీటిని జాగ్రత్త పరుచుకునేలా నీటి కుంటల ఏర్పాటు లోతు దుక్కులు విత్తనశుద్ధి ఎరువులు మేలైన రకాల యాజమాన్యం పద్ధతులను తెలియజేశారు, పంట సాగులో అధికంగా వాడుతున్న కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ జీవన ఎరువుల వినియోగాన్ని పెంపొందించుకోవాలని సూచించారు నూనె గింజల పరిశోధన సంస్థ డాక్టర్ ముంగేస్ దూదే శాస్త్రవేత్త భారత మాట్లాడుతూ ఖరీఫ్ పంట కాలంలో అవసరమైన సలహాలు సూచనలు ఇస్తూ 700 జిల్లాలలో రెండువేల శాస్త్రీయ బృందాల భాగస్వామ్యంతోరైతులకు నూతన సాంకేతిక ప్రభుత్వ పథకాలపై సమాచారం అందించడం జరుగుతుందన్నారు, డాక్టర్ సాయి మహేశ్వరి మాట్లాడుతూ వరి మినుము శనగ మేలైన రకాల వంగడాలను వివరిస్తూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలన్నారు పశు విజ్ఞానం శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అందిస్తున్నప్రభుత్వ పథకాలు గొర్రెలు, మేకల పెంపకం వ్యాధుల నివారణ కోళ్లల్లో వ్యాక్సినేషన్ షెడ్యూల్ పై తెలిపారు మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాలలో రైతుల నమోదు జీవన ఎరువులు వినియోగం పై అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారమే ఆహారాన్ని అందివ్వాలి

## ఎంఈఓ నాగేశ్వర్ నాయక్

ముద్దనూరు, మేజర్న్యూస్: మెనూ ప్రకారమే విద్యార్థులకు రుచికరమైన, సుచికరమైన పోషకాలతో ఉన్న ఆహారాన్ని అందివ్వాలని ముద్దనూరు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్ తెలిపారు. ముద్దనూరు మండలంలోని అన్ని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వంట ఏజెన్సీల వారికి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని, నిర్వహించినట్లు ముద్దనూరు మండల విద్యాశాఖ అధికారి ఎం నాగేశ్వర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12 వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో, వంట ఏజెన్సీ వారు మొదటి రోజు నుంచే మెనూ ప్రకారము విద్యార్థులకు మంచి రుచికరమైన, సుచికరమైన పోషకాలతో ఉన్న ఆహారాన్ని అందించాలని తెలిపారు. అలాగే వంట ఏజెన్సీల వారు వంట వండేటప్పుడు, వంటశాల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే కాయగూరలు తరిగేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కొని, కాయగూరలను శుభ్రంగా కడగాలని, వంట వండేటప్పుడు యూనిఫామ్ ధరించాలని తెలిపారు. అనంతరము వంట ఏజెన్సీ వారికి రోజువారి మెనూ ప్రకారము వంటల పోటీలు నిర్వహించి, బాగా రుచికరంగా



వంట వండిన వారిని గుర్తించి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజుల గురువాయపల్లె వంట ఏజెన్సీ విజయ కుమారి గారికి, ప్రథమ బహుమతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పలూరు వంట ఏజెన్సీ రమీజా వారికి ద్వితీయ బహుమతి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్టేషన్ వార్డ్ వంట ఏజెన్సీ షకీనా వారికి తృతీయ బహుమతిని ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# పోరుమామిళ్లలో ఎయిడ్స్ పై కళాజాత ప్రచార కార్యక్రమం



పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం పోరుమామిళ్ల ఆర్టిసి బస్టాండ్ లో ఎయిడ్స్ మరియు హెచ్ .ఐ.వి ఆరోగ్య అవగాహన కార్యక్రమం కే .జయశంకర్ కళాజాత బృందం ఆధునిక కళాజాత, వీధి నాటకం ద్వారా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు . హెచ్.ఐ.వి నాలుగు మార్గాల ద్వారా వస్తుందని తెలిపారు. సురక్షితం కాని లైంగిక సంబంధాలు, కలుషిత రక్తాలు , హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు సురక్షితం కానటువంటి, బ్లేడ్లు సిరంజీలు ద్వారా సోకే అవకాశం ఉందన్నారు. ఇక ఏ రకంగానూ హెచ్ఐవి ఒకరి నుంచి ఒకరికి సోకదు. అన్ని ప్రభుత్వాసుపత్రుల నందు ఉచిత పరీక్షలు మరియు హెచ్ఐవి పైన అవగాహన కల్పించబడును. ఏఆర్టి మందులు ఐసిటిసి సెంటర్లు ద్వారా అవగాహన కల్పిస్తూ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు కూడా అందించడం జరుగుతుంది. అలాగే ప్రభుత్వం హెచ్ఐవి పైన అనుమానం కలిగిన వ్యక్తుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1 0 9 7 నంబర్ ను ప్రవేశపెట్టడం జరిగింది. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు భారత ప్రభుత్వము హెచ్ఐవి యాక్ట్ చట్టం 2017 ను ప్రవేశపెట్టారు.దీని ద్వారా హెచ్ఐవి బాధితులకు రక్షణ కల్పించినట్లుగా వారు కూడా సమాజంలో అందరి మాదిరిగానే జీవించే విధంగా ఈ చట్టం రక్షణ కవచం లాగా ఉపయోగించబడుతుంది. కళాజాత బృందం అవగాహన పాటల ద్వారా, నాటికల ద్వారా ,ఇంద్రజాల మహేంద్రజాలం ద్వారా ఆకట్టుకోవడం అయినది . ప్రభుత్వఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ డి. సుధాకర్, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ యస్.ఖాదర్ బాషా,కళాజాత బృందము కే జయశంకర్, వై.సుధాకర్ ,ఎం.రాఘవేంద్రబాబు, కే.జయరామయ్య, కార్యకర్తలు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు

## కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి – వెన్నుపోటు దినం పోరులో – వైయస్సార్సీపి నాయకులు..


కమలాపురం మేజర్న్యూస్ : అపద్దపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి ప్రజలకు సంక్షేమం అందించాలని వైయస్సార్సీపి కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పోచంరెడ్డి నరేన్ రామానుజులరెడ్డి, రాష్ట్ర వైసీపీ నాయకులు కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మలు అన్నారు, వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4న వెన్నుపోటు దినంగా కమలాపురంలో వైసిపి శ్రేణులతో కలిసి మంగళవారం గిడ్డంగి వీధి నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన వైసిపి నాయకులు, అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న ఎన్నికలకు ముందు ఇచ్చిన ఎన్నో వాగ్దానాల లో ఒక్కటైనా అమలుపరచారా అని అన్నారు, అధికారం కోసం కూటమి అంటూ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లోకేష్ లు ప్రజల కోసం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అలాగే సంక్షేమ పథకాలు ఎన్నో అందిస్తామని అబద్ధపు హామీలన్నీ ఇచ్చి ఈరోజుకి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న సూపర్ సిక్స్ పథకాలు ఎందుకు అమలు పరచలేకపోతున్నారని ప్రశ్నించారు, స్త్రీలకు ఉచిత బస్సు, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అమ్మ ఒడి, మహిళలకు నెలకు 1500, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచిత గ్యాస్ ఇవన్నీ ఎప్పుడు అమలుపరుస్తారని అన్నారు, రైతుల అభివృద్ధికి తోడ్పడతామని చెప్పి రైతులకు కూడా మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందన్నారు, రాష్ట్ర ప్రజలకు మేలు చెయ్యకపోగా రాష్ట్రంలో రెడ్ బుక్ అరాచక పాలన నడుపుతున్నారని తెలిపారు, ప్రజలంతా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని



తెలిపారు, కరోనా టైం లో కూడా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి తగ్గుతుందన్నారు, రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి వెన్నంట ఉంటారని దానికి నిదర్శనం వైయస్సార్సీపి రాష్ట్ర కార్యాలయం ఆహ్వానం మేరకు రాష్ట్రంలో ప్రతిచోట వెన్నుపోటు దినం పోరులో కదం తొక్కిన ప్రజలు అన్నారు, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకం అందించాలని ప్రజలకు మేలు చేయాలని ప్రజల కొరకు వైయస్సార్సీపి జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారన్నారు, ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసులురెడ్డి, మాజీ జెడ్పిటిసి అబ్బిరెడ్డి వీరారెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఇందిరెడ్డి శంకర్ రెడ్డి, జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు ఉత్తమారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ ఇస్మాయిల్, నాగరాజా ఆచారి, మర్రి సుబ్బన్న స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా రామాలయంలో విగ్రహ ప్రతిష్ట

### ప్రత్యేక పూజలు నిర్వహించిన రెడ్యం



**వల్లూరు మేజర్‌న్యూస్:** రెండవ దక్షిణ కాశీగా పేరుగాంచిన పుష్పగిరి పుణ్యక్షేత్రంలో బుధవారం వైభవంగా రామాలయంలో విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు, గ్రామస్తులు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వైయస్‌ఆర్పిపి నేత ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆలయ అర్చకులు గ్రామస్తులు ఆయనకు స్వాగతం పలికారు, ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం రెడ్యం వెంకటసుబ్బారెడ్డిని ఘనంగా సన్మానించారు..

## శాంతియుత వాతావరణంలో బక్రీద్



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండగను చేసుకోవాలని ముద్దనూరు ఎస్ఐ మైనుద్దీన్ తెలియపరచారు. శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగ జరిగేందుకు ముద్దనూరు మండల ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బక్రీద్ పండుగలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు తెలియజేయడం జరిగిందని ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు.


## వెన్నుపోటు కార్యక్రమానికి తరలి వెళ్లిన వైసీపీ నాయకులు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలం నుంచి కూటమి ప్రభుత్వ విధానాల పై వైసీపీ పార్టీ పిలుపు మేరకు కమలాపురంలో నిర్వహించిన "వెన్నుపోటు దినం" నిరసన కార్యక్రమానికి చెన్నూరు మండలం నుంచి వైసీపీ నేతలు భారీగా తరలి వెల్లారు. బుధవారం ఉదయం మండలం నుంచి వాహనాల ద్వారా బయలుదేరి వెళ్లారు. అలాగే దౌలతాపురం నుంచి వైసీపీ నాయకుడు సాయినాథ్ శర్మ అభిమానులు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో సంతోష్, రమణయ్య, సుబ్బారెడ్డి, కరుణాకర్, శేఖర్, మధు, సిద్దేశ్‌లతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు. అంతేకాకుండా మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు,కార్యకర్తలు వాహనాలలో తరలివెళ్లారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వెన్నుపోటు దినంలో భాగంగా వనిపెంట రోడ్డు లోని అంకాలమ్మ గుడి నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలుపరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది పూర్తయినప్పటికీ సూపర్ సిక్స్ పథకాలు అమలుపరచడంలో విఫలమయ్యారన్నారు. మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం, రైతులకు భరోసా,నిరుద్యోగ భృతి లాంటివి ఒక్కటి కూడా అమలు పరచలేదన్నారు. చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలు ప్రజలందరికీ అర్థమయ్యాని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డి, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, చాపాడు ఎంపీపీ తెనిదేల లక్షుమయ్య, పి. రాఘవరెడ్డి,మూలే భరత్ రెడ్డి,షరీఫ్, కిరణ్మయి,కె.సి.లింగన్న, శ్రీమన్నారాయణ రెడ్డి, వైసీపీ నాయకులు ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు,పార్టీ మండల అద్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయినందుకు టిడిపి కార్యకర్తలు సంబరాలు



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం (కూటమి ప్రభుత్వం) ఏర్పాటు చేసి సంవత్సరము రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం నకు శుభాకాంక్షలు తెలియచేసి స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి టిడిపి కార్యకర్తలు సంబరాల నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు ముని రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, తంబళ్ళ గొంది గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షులు కోడూరు వెంకట సుబ్బారెడ్డి, స్థానిక టిడిపి నాయకులు నిమ్మకాయల ఎరికల రెడ్డి, కంచర్ల శ్రీనువాసులు రెడ్డి, కొత్తపు ఓబుల్ రెడ్డి, నిమ్మకాయల నరసింహారెడ్డి, సుబ్బయ్య, పిచ్చయ్య, దుంపల నరసింహారెడ్డి తదితురులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ విస్తరణకు బలమైన అడుగు

### జిల్లా స్థాయి శిక్షణ ప్రారంభం

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కడప జిల్లా డిపిఎం కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించబడుతున్న జిల్లా స్థాయి శిక్షకుల శిక్షణ కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. వ్యవసాయ సంచాలకులు ఉద్యాన శాఖ అధికారులకు ప్రకృతి వ్యవసాయంపై లోతైన అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ శిక్షణ లో పాల్గొన్న సభ్యులు తమ మండలాల్లో రైతు సేవ కేంద్రం ఇంచార్జులకు తదుపరి శిక్షణల కార్యక్రమాలు అందించనున్నారు.కార్యక్రమం ఉదయం 9 గంటలకు పాల్గొన్న సభ్యుల నమోదుతో ప్రారంభమైంది. ఆర్.వై.ఎస్.ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి. విజయ్‌కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఆన్‌లైన్ ద్వారా శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత, భూమి ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో దీని పాత్రను ఆయన వివరించారు. ఈ రోజు శిక్షణలో ప్రధానంగా ప్రకృతి వ్యవసాయం వెనుక శాస్త్ర




విజ్ఞానం, పి.యం.డి.యస్ మరియు 365 డేస్ గ్రీన్ కవర్, ఏ.టి.యం మరియు ఏ - గ్రేడ్ ప్రకృతి వ్యవసాయ మోడల్స్ వంటి అంశాలపై ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి సుభాషిణి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, అదనపు డిపిఎం వసంత కుమారి, థీమాటిక్ లీడ్ సురేష్ బాబు, జిల్లా వ్యవసాయ సంచాలకులు, హార్టికల్చర్ అధికారులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలేపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం..



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని పోలేపల్లి చారిటబుల్ ట్రస్ట్ వల్లూరు ఆధ్వర్యంలో ట్రస్ట్ మెంబర్ యాదాల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ వంకదార ఆంజనేయులు (అంజి) ప్రారంభించారు, బుధవారం మండల కేంద్రమైన వల్లూరు గణేష్ పురం శేగు సురేష్ బాబు కాంప్లెక్స్ లో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు, ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు..


## వెన్నుపోటు దినం కార్యక్రమానికి బి.మఠం నుంచి భారీగా తరలిన వైయస్సార్సీపి కార్యకర్తలు, నాయకులు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం మైదుకూరులో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆదేశాల మేంకు బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి,కడప జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం మండలం నుంచి దాదాపు 400 మంది కార్యకర్తలు,నాయకులు హాజరైనట్లు సమాచారం.ఇందులో చౌదరి వారి పల్లె సర్పంచ్ ఓబుల్ రెడ్డి, సోమిరెడ్డి పల్లె, సర్పంచ్ సుబ్బారెడ్డి, నాగిశెట్టిపల్లె వాక మల్ల అనంత రెడ్డి,పెద్దిరాజు పల్లి సర్పంచ్,మోహన్ రెడ్డి అలాగే మాజీ ఎంపీటీసీలు గాజుల రామయ్య, ఎంపీటీసీ మనోహరాచారి, కొత్త బస్వాపురం వైఎస్ఆర్సిపి నాయకులు ధరిమిశెట్టి వీర ,భూమిరెడ్డి బాల కృష్ణా రెడ్డి,తోటపల్లి మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, గురివిరెడ్డి , లెక్కల శ్రీనివాస్ రెడ్డి, సోమయ్య,అలాగే అన్ని గ్రామ పంచాయతీల నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు జడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత

### రూ.2.10 లక్షల సాయం అందజేసిన జిల్లా కలెక్టర్



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** నడవలేని స్థితిలో ఉన్న బాధితురాలి కాలు సర్జరీ వైద్య ఖర్చుల నిమిత్తం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి రూ 2.10 లక్షల ఆర్థిక సాయం అందించారు. బుధవారం కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ రూమ్ హాల్ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలసి వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. మైదుకూరుకు చెందిన వెలుతుర్ల నాగేంద్ర తన భార్య వెలుతుర్ల లక్ష్మి ఉమాదేవికి కుడికాలు విరిగి రెండుసార్లు సర్జరీలు జరిగినా ఇన్ఫెక్షన్ వలన మళ్లీ సర్జరీ చేయాలని డాక్టర్లు సూచించారనే విషయాన్ని ఈ సం. జనవరి 18 వ తేదీన మైదుకూరు స్వచ్ఛ ఆంధ్ర పర్యటనలో భాగంగా ఆమె ఇంటికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. వైద్య ఖర్చులకోసం అవసరమైన సాయం చేయాలని కోరారు. ఆ కుటుంబానికి సాయం చేయాలని కలెక్టర్ కు సీఎం ఆదేశించారు. ఆ మేరకు బాధితురాలు కుటుంబ సభ్యులను కలెక్టరేట్‌కు పిలిపించి వైద్య ఖర్చుల కోసం జిల్లా కలెక్టర్ రూ 2,10,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమలో డి ఎం అండ్ హెచ్ ఓ నాగరాజు, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కో ఆర్డినేటర్ బాలాంజనేయులు, బాధితురాలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నెలో అపరిశుభ్రత

## మురుగు కాలువలు శుద్ధి చేయని వైనం ...రోడ్లు కాలువలుగా మురుగు దుర్గంధం


## లబోదిబో మంటున్న ప్రజలు ...పట్టించుకోని అధికారులు





కడప రూరల్ మేజర్ న్యూస్: పంచాయితీల్లోని గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధిస్తుంది అన్నది, నగ్నసత్యం. అయితే మండల కేంద్రమైన చింతకొమ్మ దిన్నే ఆపరిశుభ్రతల మధ్య కొట్టు మిట్టాడుతుంది. అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని చందంగా మారింది. కనీసం వారానికొ మారు మురుగు కాలువల్లో చెత్త చెదారాలు తొలగిం చాల్సి బాధ్యత స్థానిక సంబంధిత అధికారిపై ఉంది. నిర్లక్ష్య వైఖరి వల్ల చెత్త చెదారాలు తొలగించకపోవడం వల్ల మురుగు తొలగక, ఎక్కడ మురుగు అక్కడ నిలిచి దుర్గంధం వెదజల్లుతుంది. ఒకపక్క దుర్గంధం, మరోపక్క దోమల ఉత్పత్తి అధికమై పగలు, రాత్రి దోమలు స్వేర విహా రం చేస్తుండడంతో దోమల దాటికి నిలువలేక ఉన్నామని ప్రజలు పెద వి విరుస్తున్నారు. దోమల ఉత్పత్తి నియంత్రణకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మురుగు తొల గక, మురుగు రోడ్లపై ప్రవహిస్తుంది. నెలల తరబడి రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తున్న పట్టించుకునే నాధుడే లేదని, జ్వరాల బారిన పడితే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. మురుగు కాలువల పొడవునా పిచ్చి మొక్కలు పెరిగి పందుల కు ఆవాసంగా మారాయి. విషపురుగులు చీకటి పటడితే రోడ్లపై సంచరిస్తుండడంతో ఎక్కడ ప్రమాదాలకు గురి కా వాల్సి వస్తుందోనన్న భయాందోళనలు మహిళలు వ్యక్తపరుస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# క్షయ నిర్మూలన పోస్టర్ విడుదల



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో ఉన్న అర్బన్ హెల్త్ కేంద్రంలో క్షయ నిర్మూలన పోస్టర్ బుధవారం వైద్యా ధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి వైద్య సిబ్బంది ఇంటింటికి పర్యటిస్తున్నారని చెప్పారు. స్మోకింగ్, డ్రింకింగ్ చేసే వారు క్షయ రోగానికి దగ్గర అయ్యే అవకాశం ఉందన్నారు. అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన సూచిం చారు. పట్టణ వైద్య ఆరోగ్య కేంద్రంలో టీబీ వ్యాధికి సంబంధించి నిర్ధారణ పరీక్షలు ప్రతి రోజు జరుగుతాయన్నారు. ఈ వ్యాధి లక్షణా లు ఉన్న ప్రతి ఒక్కరు ఆసుపత్రికి వచ్చి పరీక్ష చేసుకోవచ్చన్నారు. జాగ్రత్తలు తీసుకుంటే క్షయ వ్యాధికి దూరంగా ఉంటూ ఆరోగ్యకరం గా ఉండొచ్చు అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన టీడీపీ రాష్ట ఉపాధ్యక్షులు పుత్తా



కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ కమలా పురం నియోజకవర్గంలో వైద్యం చేయించు కొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరు పేద కుటుంబాలకు అండగా ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను టీడీపీ రాష్ట్ర ఉపాధ్య క్షులు పుత్తా నరసింహా రెడ్డి పంపిణీ చేశారు. బుధవారం కడప నగర శివారు లోని బిల్టాప్ వద్దనున్న పుత్తా ఎస్టేట్ టీడీపీ కార్యాల యంలో ఈ చెక్కుల పంపిణీ జరిగింది. 48 మంది బాధిత కుటుంబాలకు రూ 25,58, 137 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డి బాధిత కుటుంబాలతో మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థికంగా కష్ట కాలం లో ఉన్నా నిరుపేదలకు అండగా నిలవాలి అనే ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సీఎం సహాయ నిధితో ఉదా రంగా ఆదుకుం టున్నారని చెప్పారు. అర్హు లైన పేదలకు చెక్కులు పంపిణీ చేస్తున్నాము అని వివరిం చారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే తీవ్రంగా కృషి చేస్తోందని, ఎన్ని వేల కోట్లయినా ఖర్చు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి చేయూతనివ్వాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రయత్నిస్తున్నారని చెప్పారు. వారికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పుత్తా నరసింహా రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ వసతి గృహాలలో ఏ.సి.యం పిచికారి

## సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



తొండూరు మేజర్ న్యూస్ మలేరియా నివారణ మాసోత్స వాలను పురస్కరించుకొని, జిల్లా మలేరియా అధికారి మనో రమ ఆదేశాల మేరకు పులివెందుల సబ్ యూనిట్ పరిధిలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల నివారణ చర్యల్లో భాగంగా తగిన జాగ్రత్తలు తీసుకుం టున్నారు. ఈ క్రమంలో తొండూరు లోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల వసతి గృహంలో ఏ.సి.యం పిచికారీ కార్యక్రమం నిర్వహిం చడ మైనది. ఈ కార్యక్రమాన్ని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. హాస్టల్ పరిసరాల్లో దోమలను అరికట్టడానికి, విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పిచికారీ చేపట్టారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లా డుతూ, “విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రతి ప్రభుత్వ వసతి గృహంలో పిచికారీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు ఇది ఒక ముఖ్యమైన చర్య,” అని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సతీష్, హాస్టల్ ప్రిన్సిపాల్ ఉషా రాణి, ఆరోగ్య కార్యకర్త సుజాత మరియు ఆశా కార్యకర్త కుమారి పాల్గొన్నారు.

# యోగ సాధన ఆరోగ్యకరం



పులివెందుల మేజర్ న్యూస్ ప్రతి మనిషి మునుగడకు యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు నని యోగ గురుజి వెంకట్రామిరెడ్డి సూచ నలు సలహాలు అందించారు ఈ కార్యక్రమం లో భాగంగా బుధవారం 11 వ అంతర్జా తీయ యోగా దినోత్సవంలో భాగంగా మున్సి పల్ కమిషనర్ డి రాముడు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం లో యోగా గురువు వెంకట రామిరెడ్డి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి మనిషి మనుగడకు యోగా అవసరం అని తెలియ జేసి పలు యోగా ఆసనాలు వేయించడమై నది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం పేదలకు భూ పంపిణీ అమలు చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



కలసపాడు మేజర్ న్యూస్ గ్రామీ ణ పేదలకు వలసలు నివారించడానికి కూటమి ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయా లని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ జిల్లా ఉపాధ్య క్షులు వీరయ్య గురువయ్య డిమాండ్ చేశారు. బుధవారం కలసపాడు మండల కేంద్రం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ పోరుగు రాష్ట్రం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభు త్వం ఎస్టీఎసి బీసీలకు భూ పంపిణీ అమలు చేస్తున్నది భూమిలేని గ్రామాలలో వారికి ఏడాదికి 15000 రూపాయలు మంజూరు చేసినది కాబట్టి మన రాష్ట్రంలో కూడా భూ పంపిణీ అమలుతో పాటు భూమిలేని గ్రామా లలో పేదలకు ఏడాదికి 15 000 అమలు చేయాలని కోరారు. కడప జిల్లాలో కలస పాడు కాశి నాయన బీకోడూరు పోరుమామిళ్ల గోపవరం అట్లూరు సిద్ధవటం ఒంటిమిట్ట పెండ్లిమర్రి బ్రహ్మంగారిమఠం మైదుకూరు తదితర మండలాలలో లక్షలాది ఎకరాలు అనాహురులు స్థానికేతర్లు రాజకీయ పలుకు బడి కలిగిన వారు ఆక్రమించుకొని దొంగ పట్టాలు ఆన్లైన్లో చేయించుకున్నారు అసైన్మెం ట్ ఆమోదం లేని భూములను కూడా వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు ఎన్నికల వాగ్దా నాల్లో అన్యకాంతమైన భూములను స్వాధీనం చేసుకుంటాము అసలైన పేదలకు భూ పంపి ణీ అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిందన్నారు అదేవిధంగా జీవో నెంబర్ 596 ఫ్రీ ఓల్డ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ భూములు అసైన్డ్ చట్ట ప్రకారం 9/77 విరుద్ధంగా ఫ్రీ ఓల్డ్ క్రింద రిజిస్ట్రేషన్‌కు కొనుగోలు కింద చేపట్టడం చట్ట వ్యతిరేకమైన చర్య అన్నారు ప్రభుత్వ భూములు వారి వారసులు సాగు చేసుకోవడం తప్ప అమ్మడం కొనటం చట్ట వ్యతిరేకమైనది అన్నారు పేదలకు ఇండ్ల స్థలాలు బిల్డింగుకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు ఉపాధి హామీ చేసిన పనులకు కూలీలకు డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కారక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు హుస్సేన్ పీరా సుబ్బరాయుడు శ్రామిక మహిళ నాయకురాలు విజయమ్మ తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

## నీలాపురం అటవీ శాఖ బీట్ అధికారి సుచరిత

దువ్వూరు, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడాలని నీలాపురం అటవీశాఖ బీట్ అధికారి సుచరిత పేర్కొన్నారు. బుధవారం ఆమె దువ్వూరులో మాట్లాడుతూ నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వన మహా త్సవం సందర్భంగా వినీత కుమార్ ఐఎఫ్ఎస్, డిఎఫ్ఓ కడప వారి ఆదేశాల మేరకు, వనిపెంట రేంజ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రణత్ రావు ఎఫ్ఆర్ఓ వారి అద్యర్యంలో దువ్వూరు మండలంలోని, నీలాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దువ్వూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మొక్కలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలం దరు మొక్కలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులు కోరారు. వేప, కానుగ, తపసి, నేరేడు, ఈ మొక్కలు అటవీశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని చుట్టు పక్కల గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# బాలలతో పని చేయిస్తే కఠిన చర్యలు

## కార్మిక శాఖ సహాయ అధికారి శశిధర్ రెడ్డి




దువ్వూరు, మేజర్ న్యూస్ : బాలలతో ఎవరైనా పనులు చేయిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రొద్దుటూరు కార్మిక శాఖ అధికారి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు మండలంలోని వివిధ దుకాణాలు, మెకానిక్ షాప్‌లు, హెూటల్‌లలో బాల కార్మికుల నిర్మూలన పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 1 నుంచి 30 వ తేదీ వరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సహాయ కార్మిక అధికారి ప్రొద్దుటూరు సర్కిల్-2 శశిధర్ రెడ్డి తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయసు గల పిల్లల్ని పనిలో పెట్టుకోకూడదని తెలియజేసారు. కమలాపురం సహాయ కార్మిక అధికారి పావని, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేతా, రెడ్స్ ఎన్జీవో రవి తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలి

## రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిశ్రీ



రాజుపాళెం,మేజర్ న్యూస్: తెల్ల రేషన్ కార్డుదారులకు సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేయాలని జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిశ్రీ చౌక దుకాణం డీలర్ కు సూచించారు బుధవారం మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో పర్యటించి రేషన్ బియ్యం పంపిణీ పై అక్కడ ఉన్న ప్రజలతో విచారించారు 65 ఏళ్లు దాటిన వృద్ధురాలు ఇంటి వద్దకు ఆర్డీవో వచ్చి రేషన్ బియ్యం అందించారు ప్రతినెల వికలాంగులు వృద్ధులకు రేషన్ పంపిణీ తప్పనిసరిగా ఇంటి వద్దకే వచ్చి అందించాలన్నారు ఎండియు వాహనాలు రద్దు చేసిన నేపథ్యంలో చౌక దుకాణాల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఇందులో కార్డుదారులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం చౌక దుకాణాలద్వారా రేషన్ పంపిణీ జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

## తహశీల్దారు హరినాథ్ రెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని ఆయా గ్రామాల్లో ఉన్న డీలర్లు సక్రమంగా కార్డుదారులకు పంపిణీ చేయాలని తహసిల్దార్ హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం వేంపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లె గ్రామంలో ఉన్న రేషన్ షాపును తహశీల్దార్ హరినాథ్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అలాగే వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు. ప్రతి నెల కార్డుదారులకు బియ్యాన్ని తప్పకుండా పంపిణీ చేపట్టాలని కోరారు. వృద్ధులు, వికలాంగులు బియ్యం కోసం రేషన్ షాప్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి డీలర్ పూర్తిగా రేషన్ బియ్యాన్ని కార్డుదారులకు పంపిణీ చేయాలన్నారు. బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద కార్డుదారులు వేచి ఉండాల్సిన అవసరం కూడా లేదు అన్నారు. పంపిణీ చేస్తారని చెప్పారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా డీలర్లు షాపుల వద్ద బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని కాబట్టి కూలీలు పనులకు వెళ్లి వచ్చిన తర్వాత కూడా రేషన్ షాపుల వద్దకు వెళ్లి రేషన్ బియ్యాన్ని తీసుకోవచ్చు అన్నారు. తూకాలలో కూడా డీలర్లు మోసం చేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, చింతలమడుగుపల్లె డీలర్ నాగిరెడ్డి, విఆర్ఓ బషీర్ బాబా పాల్గొన్నారు.

# ఆధునిక యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



దువ్వూరు, మేజర్ న్యూస్ : రైతులు యాజమాన్య పద్ధతులలో పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని శాస్త్రవేత్తలు తెలిపారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆధునిక యాజమాన్య పద్ధతులలో వివిధ పంటల్లో అధిక దిగుబడులు సాధించాలి అనే అంశంపై దువ్వూరు మండలంలోని చిన్న సింగనపల్లె, నీలాపురం, మదిరేపల్లి, గుడిపాడు గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం మొదటగా వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ యం.బాలకృష్ణ మాట్లాడుతూ మృత్తికానమ సేకరణ,మట్టి పరీక్షల ఫలితం ఆధారంగా రసాయనిక పరువుల వాడకం, జీవరసాయనిక ఎరువుల అవశ్యకత గురించి వివరించారు. జాతీయ చిరుధాన్యాల పరిశోధనల సంస్థ నుండి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ బి సుబ్బరాయుడు, డాక్టర్ జి. శ్యాంప్రసాద్, డాక్టర్ ఏ.వి. ఉమాకాంత్‌లు మాట్లాడుతూ చిరుధాన్యాలు అవశ్యకత, రకాలు, యాజమన్య పద్ధతులు, పోషక విలువలు గురించి వివరిం చారు. కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు శాస్త్రవేత్త డాక్టర్ భగవత్ ప్రియ మాట్లాడుతూ వరి, మినుము, నువ్వులు, వేరుశనగ పంటల్లో విత్తన ఎంపిక, రకాలు, విత్తనశుద్ధి, సస్యరక్షణ చర్యలు గురించి క్లుప్తంగా వివరించారు. ఉద్యానవిభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్ మాట్లాడుతూ ఉల్లి పంటలో రకాలు యాజమన్య పద్ధతుల గురించి వివరించారు. ప్రొద్దుటూరు పశువైద్యశాల ప్రొఫెసర్ డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ పశువుల్లో వచ్చే రోగాలు, నివారణ మార్గాలు , అధిక పాల దిగుబడి పద్ధతులు, పశు పోషణ యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఏటిఎం, బిటిఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులకు ఇస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వ్యవసాయ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే ఆది, జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

ముద్దనూరు మేజర్ న్యూస్: జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి 67వ జన్మదినం సందర్భంగా ముద్దనూరు మండలంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. ముద్దనూరు మండల ప్రముఖ నాయకుడు డాక్టర్ కటిక రెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ముద్దనూరు మండలంలోని కోడిగాండ్ల పల్లె సమీపంలో ఉన్న, యేసు కరుణాల యంలోని మానసిక వికలాంగులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దీంతోపాటు ముద్దనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కటిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చర్యలను తీసు కోవడం జరిగిందని వివరించారు. సేవా కార్యక్రమాలలో డాక్టర్ మధుసూదన్ రెడ్డి సోదరి, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీకాంతమ్మ, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నూతన చాపాడు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రారంభం



చాపాడు మేజర్ న్యూస్ : చాపాడులో బుధవారం చాపాడు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ నూతన కార్యాలయం ప్రారంభ కార్యక్రమం జరిగింది అనంతరం పాలకవర్గ సభ్యుల సమావేశం జరిగింది. సమావేశంలో నాబర్డు డిడి.యం. విజయ విహారి మాట్లాడుతూ రైతు సంఘం అభివృద్ధికి సహకరిస్తామని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయంను చాపాడు మండలంలోని ప్రతి రైతు తమ కుటుంబ అవసరా లకు అయిన విష రసాయనాలు లేని ఆహారం తినాలని కోరారు.చైర్మెన్ సుబ్బారాయుడు రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. బ్యాంకు అధికారులు మహిళా సంఘాలకి లోన్లు ఇచ్చినట్లే రైతు సంఘాలకి కూడా లోన్లు ఇస్తామని చెప్పారు. అలాగే ఉత్పత్తి లోన్లు కూడా జన సమృద్ధి పోర్టల్ ద్వారా నమోదు చేసుకుంటే లోన్లు ఇస్తామని చెప్పారు.చాపాడు మండలంలోని రైతులకి నిరంతరం ఆఫీసు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన ఎరువులు, మం దులు, విత్తనాలు,పనిముట్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారం కోసం కిసాన్ మిత్ర హెల్ప్‌లైన్ 8500983300కి కాల్ చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం రాష్ట్ర సమన్వయ కర్త ఆదినారాయణ, నాబార్డు డి.డి.యం విజయ విహారి, చైర్మెన్ సుబ్బారాయుడు,పాలక వర్గ సభ్యులు చంద్ర శేఖర్ రెడ్డి,ఓబుల్ రెడ్డి, సమీర్, సుబ్బరామయ్య, బసవయ్య. సి.యస్.ఏ సిబ్బంది. రమణ, రవితేజ, ఓబులేసు, జయన్న, నాగవేణి, స్రవంతి, పవన్, సునీత బ్యాంకు అధికారులు మల్లిఖార్జున నాయుడు, కే.వి.ఆర్ రమణ రైతులు పాల్గొన్నారు.

# హామీలు సరే...ఆచరణ శూన్యం

## జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి




ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: అధికారం లోకి వస్తే చెప్పిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని చెప్పి..... ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వాటి ఆచరణలో శూన్యం అనే జమ్మలమడుగు మా జీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పేర్కొ న్నారు. గురువారం ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని వైఎస ఆర్సిపి కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుదీర్ రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం ర్యాలీని మున్సిపల్ కార్యాల యం వరకు నిర్వ హించారు. అక్కడ ఉన్న దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్ర హానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శేషఫణికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుదీర్ రెడ్డి వైఎస్ ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వ ర్యంలో వినతిపత్రం అందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ప్రజలకు చెప్పి న హామీలు ప్రభుత్వం వచ్చి ఏడాదిక వస్తున్న ఇంత వరకు అమలు చేయ లేదని విమర్శిం చారు. విద్యా వ్యవస్థ సమూలంగా నిర్వీర్యం అయిందని ఆయన ద్వజ మెత్తారు. రేషన్ కార్డు దారులు బియ్యం తెచ్చుకోవాలంటే సాహసం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. నియో జవర్గంలో ఎక్కడా అభివృద్ధి లేదన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మండల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ తమ్మిశెట్టి బాలయ్య, మండల అధ్య క్షులు పొన్న శ్రీను, మల్లు వెంకట మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ముద్దనూరు కొండాపురం, ఎర్ర గుంట్ల మండల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లిన వేంపల్లె వైఎస్ఆర్సిపి నేతలు



వేంపల్లె, మేజర్ న్యూస్ వేంపల్లె మండలం నుంచి పులివెందులకు వెన్ను పోటు దినం నిరసన కార్యక్రమానికి స్థానిక వైఎస్ఆర్సిపి నేతలు భారీగా తరలి వెళ్లారు. బుధవారం ఉదయం మండలం నుంచి దాదాపు 100 వాహనాల ద్వారా బయలుదేరి వెళ్లారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి తోపాటు, జడ్పిటిసి ఎం రవి కుమార్ రెడ్డి,మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాష, సర్పంచ్ శ్రీనివాసులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్, రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి నిస్సార్ భాష, మాజీ డైరెక్టర్ సల్మా, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ మునేష్, యూత్ కన్వీనర్ రవిశంకర్ గౌడ్, ఎస్సీ సెల్ కన్వీనర్ జయరాములు తదితర వైఎస్ఆర్సిపి నేతల ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్ద నుండి వాహనాలలో ర్యాలీగా పులివెందులకు బయలుదేరి వెళ్లారు.

# రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమా మిళ్ల మండలం చెన్నారెడ్డిపేట రేషన్ షాప్ నెంబర్ 12, కవలకుంట్ల రేషన్ షాప్ నెంబర్ 28లను బుధవారం బద్వేల్ ఆర్డిఓ చంద్ర మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభు త్వ ఆదేశాల మేరకు రేషన్ షాపుల ద్వారా 65 సం"లు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు (శాశ్వతంగా మంచానికి పరిమితమైన వారికి) ఇంటి వద్దకే రేషన్ పంపిణీ జరుగు తుందా లేదా అని ఆర్డిఓ తనిఖీ చేయడం జరిగింది. కార్య క్రమంలో తహసిల్దార్ పోరు మామిళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి

## వెన్నుపోటు దినం పోరులో కదం తొక్కిన వైకాపా శ్రేణులు




పులివెందుల మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి తక్షణమే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆర్డిఓ ద్వారా ప్రభుత్వానికి వినతి చేశారు. వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెం దులలో ప్రభుత్వ వ్యతిరేకతను నినదిస్తూ చేపట్టిన వెన్నుపోటు జనం కార్యక్రమా నికి వైకాపా శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరాగా ప్రభుత్వ వ్యతిరేక విధానా లను నిరసిస్తూ ప్రధాన కూడల ద్వారా జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, ఇతర వైకాపా నాయకులు శ్రేణుల ఆధ్వర్యంలో ర్యాలీగా తరలి వెళ్లి ఆర్డీవో వారికి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను మానుకొని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయా లని తెలియజేశారు. ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరం కిందట ఎన్నికల్లో చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ లోకేష్, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని అబద్ధపు హామీలు ఇచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచి మోసం చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ అరాచక పాలన నడుస్తోందని, ఈ ప్రాంత రైతాంగానికి ఉపయోగపడే విధంగా ఓల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి కాగా వాటిని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. మొబైల్ వాహనాల ద్వారా రేషన్ సరు కుల పంపిణీని ఆపి వృద్ధులు, వికలాంగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప వేముల వైకాపా మండల నాయకులు సాంబశివారెడ్డి పులివెందుల కౌన్సిలర్లు ఇతర వైకాపా నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై సంవత్సరం రోజుల్లోనే వ్యతిరేకత

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంపై సంవత్సరం రోజు ల్లోనే వ్యతిరేకత మొదలైటందని మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు నియోజక వర్గంలో పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పుట్టపర్తి సర్కిల్ నుండి రాచమల్లు ఆధ్వర్యంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ర్యాలీగా మున్సిపల్ కార్యాలయం చేరుకున్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సరిగ్గా ఏడాది క్రితం అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం గద్దెనెక్కిందన్నారు. ప్రస్తుతం ఓట్ల లెక్కింపు జరిగి సంవత్సరం ముగియగానే ప్రజలు ఎన్నికలను విస్మరించడంతో వైసీపీ పిలుపు మేరకు శాంతియుత నిరసనలో స్వచ్ఛందంగా పాల్గొన్నారని, ఇది కూటమి ప్రభుత్వానికి చెంప పెట్టు అన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించడం తో పాటు ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నాలుగు సంవత్సరాల పాటు ప్రజలే వారికి బుద్ధి చెబుతారన్నారు.

# అబద్ధపు హామీలతో వెన్నుపోటు పొడవద్దు

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి




పులివెందుల మేజర్ న్యూస్ వైఎస్ఆర్సిపి పార్టీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా పులివెందులలో వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం గడుపుతుందని , గత ప్రభుత్వంలో ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉండేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్థిక పరిస్థితి దుర్భరంగా ఉందని గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎందుకు కూటమి ప్రభుత్వం పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మేలు చేసే విధంగా వ్యవహరించాలి తప్ప కక్ష సాధింపుగా వ్యవహరిం చకూడదని పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి నాయకుల పైన కార్యకర్తల పైన తప్పుడు కేసులు భరాయించి ఇబ్బందులు పెట్టడం ప్రజలు గమని స్తున్నారని, ఇటువంటి చర్యలపై మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో ఎయిడ్స్ పై కళాజాత ప్రచార కార్యక్రమం

పోరుమామిళ్ల మేజర్ న్యూస్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం పోరుమామిళ్ల ఆర్టిసి బస్టాండ్ లో ఎయిడ్స్ హెచ్ఐవి ఆరోగ్య అవగాహన కార్య క్రమం కే .జయశంకర్ కళాజాత బృందం ఆధునిక కళాజాత, వీధి నాటకం ద్వారా నివా రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్.ఐ.వి నాలుగు మార్గాల ద్వారా వస్తుం దని తెలిపారు. సురక్షితం కాని లైంగిక సం బంధాలు, కలుషిత రక్తాలు , హెచ్ఐవి సోకిన



తల్లి నుండి బిడ్డకు సురక్షితం కానటువంటి, బ్లేడ్లు సిరంజీలు ద్వారా సోకే అవకాశం ఉంద న్నారు. ఇక ఏ రకంగానూ హెచ్ఐవి ఒకరి నుంచి ఒకరికి సోకదు. ఏఆర్టి మందులు ఐసిటిసి సెంటర్లు ద్వారా అవగాహన కల్పిస్తూ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు కూడా అందించడం జరుగుతుంది. కళాజాత బృం దం అవగాహన పాటల ద్వారా, నాటికల ద్వారా , ఇంద్రజాల మహేంద్రజాలం ద్వారా ఆకట్టుకోవడం అయినది . ప్రభుత్వఆసుపత్రి ల్యాబ్ టెక్నిషియన్ డి. సుధాకర్, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ యస్.ఖాదర్ బాషా, కళాజాత బృందము కే జయశంకర్, వై.సుధా కర్, ఎం.రాఘవేంద్రబాబు, కే.జయ రామ య్య, కార్యకర్తలు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీ గదులకు బాడుగలు చెల్లించక పోతే సీజ్ చేస్తాం

## జడ్పీ డిప్యూటీ సిఇఓ మైథిలీ



వేంపల్లె,మేజర్ న్యూస్: జడ్పీ వాణిజ్య గదులకు చెందిన వ్యాపారులు బాడుగలు చెల్లించక పోతే అలాంటి గదులను సీజ్ చేసి వేలం పాట నిర్వహిస్తామని డిప్యూటీ సిఇఓ మైథిలీ పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న జడ్పీకి చెందిన వాణిజ్య గదులను జడ్పీ అధికారులతో కలిసి డిప్యూటీ సిఇఓ మైథిలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో 40 జడ్పీ గదులు ఉన్నట్లు చెప్పారు. 40 గదుల్లో 5 గదులు ఖాళీలు ఉన్నట్లు చెప్పారు. రూం నెంబర్లు 7,28 వాణిజ్య గదులకు చెందిన యాజమానుల నుండి 5.16 లక్షల బకాయిలు రావాల్సి ఉందని చెప్పారు. 35 గదుల నుండి రూ 20 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉందని తెలిపారు. బాడుగలు సరిగా జడ్పీకి చెల్లించక పోవడంతో నోటిసు లు కూడ ఇవ్వడం జరిగిందని చెప్పారు. నోటిసులకు స్పందన లేక పోవడంతో స్వయంగా వచ్చి బకాయిలు చెల్లించాలని కోరినట్లు చెప్పారు. బకాయిలను ఆన్ లైన్ లో దుకాణాదారులకు చెల్లించాలని ఆదేశించడం జరిగిందని చెప్పారు. సకాలంలో బాడుగలు సరిగా చెల్లించని గదులకు తాళాలు వేస్తామని చెప్పారు. బకాయిలు చెల్లించేందుకు దుకాణాదారులు సమయం కోరడం జరిగిందని చెప్పారు. ఒక దుకాణంకు చెందిన బాడుగ రెండు సంవత్సరాల నుండి రాలేదని అ దుకాణా యజమానికి కూడ బాడుగ చెల్లించక పోతే తాళం వేస్తామని హెచ్చరించడం జరిగిందని చెప్పారు. వాణిజ్య గదులు వర్షానికి ఉరుస్తున్నాయాని కాబట్టి మరమ్మతులు చేయాలని కోరారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వీరి వెంట ఎఓ గంగిరెడ్డి, సినియర్ అసిస్టెంట్ రఘునాథ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, జడ్పీ అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి పాలనలో అభివృద్ధి, పారిశ్రామికీకరణ

## మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ వై.ఎస్.జబీవుల్లా



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: టిడిపి పాలనలో అభివృద్ధి, పారిశ్రామికీకరణ జరుగుతోందని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ వై.ఎస్.జబీవుల్లా అన్నారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జూన్ 4 2024లో ప్రజలు, ప్రభుత్వాధికారులు నియంత పాలన నుండి విముక్తి పొందిన నేపథ్యంలో విముక్తిదినం తాము నిర్వహిస్తున్నామని వివరించారు. టిడిపి పాలనలో 5 సంవత్సరాలకు 1000 రూపాయల ఫించన్ పెంపు కాకుండా అధికారంలోకి రాగానే ఫించన్ పెంపు చేయడం, సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు, అన్నా క్యాంటీన్ ఏర్పాటు, ఉచిత ఇసుక, శాంతి యుత వాతావ రణం కల్పించడం, రోడ్లకు మరమ్మత్తులు, నూతన రోడ్లు, అమరావతి నిర్మాణం, అమరావతి చుట్టు భారీ రోడ్డు, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపి అభివృద్ధి, విశాఖ రైల్వే జోన్ పారిశ్రామికీకరణ జరుగుతోందని వివరించారు. ఈ రోజును వైసిపి నాయకులు వెన్నుపోటు దినంగా నిర్వహిస్తు న్నారని, అసలు ఆ పార్టీ వ్యవస్థాపకుడైన శివ కుమార్ నుండి పార్టీని లాక్కొని వెన్నుపోటు పొడిచారని, పార్టీ పేరులో వున్న యువజనులకు ఉపాధి లేకుండా, శ్రామికులకు పని లేకుండా, రైతులను నట్టేట ముంచిన వెన్నుపోటు పార్టీ వైసిపి అన్నారు. కడపలో వైఎస్ఆర్ విగ్రహానికి ఎవరో టిడిపి జెండాలు కడితే వాటిని కార్యక్రమం అనంతరం తొలగించారని, కానీ తమ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఏకంగా టిడిపి నాయకుల ఇళ్ళకే వైసిపి జెండా కడతాఅనడం సమంజసం కాదన్నారు. తాము కూడా గొడ్డలిపోటు దినంగా నిర్వహించ గలమని తెలిపారు. ప్రత్యేక హోదా, సిపిఎస్ రద్దు, ఉద్యోగాలు, 45 సంవత్సరాల ఫించన్, అమ్మ ఒడిలో కోత, మద్యపాన నిషేధం అని చెప్పి ఏకంగా చీప్ లిక్కర్ తెప్పించి ప్రజల ప్రాణాలను బలిగొన్నారని, పోలవరం అటకెక్కించారని, 3 రాజధానులు, ప్రొద్దుటూ రులో ఉచిత ఇళ్ళు ఏవీ అమలు చేయకపోగా ఇసుక అక్రమ రవాణా విపరీతంగా చేశారని విమర్శించారు. ఇకనైనా ఇటువంటి చర్యలు మానుకొని అభివృద్ధి పై ప్రశ్నించాలని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, తలారి రమేష్, అజారుద్దీన్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిజన్మలెత్తిన నాయకుల, కార్యకర్తల రుణం తీర్చు కోలేను

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



చాపాడు మేజర్ న్యూస్ : తమ ప్రాణా లను పణంగా పెట్టి నా గెలుపు కోసం పోరా డిన తెలుగుదేశం నాయకులు, కార్య కర్తల రుణం ఎన్నిజన్మలెత్తినా తీర్చుకోలేనని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైకాపా పాలనకు అంతం పలికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభు త్వానికి ప్రజలు పట్టం కట్టిన చారిత్రక సం దర్భాన నన్ను తొలిసారిగా గెలిపించిన మైదు కూరు నియోజకవర్గ ప్రజలందరికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. నాకు టికెట్ ఇచ్చి ఆశీర్వదించిన మా ప్రియతమ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు, నన్ను సోదరుని లా భావించి అడుగడుగునా అండగా నిలిచిన యువనేత నారా లోకేష్ బాబుకు నా జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. నా గెలుపు కోసం ఎన్నో నిర్బంధాలు, అక్రమ కేసులను ఎదు ర్కొంటూ నా విజయానికి సహకరించిన నియోజకవర్గ ప్రజలకు జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలందరికీ ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నా జీవితం మైదుకూరు ప్రజలకే అంకితమని అన్నారు.

# రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం వెంకటస్వామి జన్మదిన వేడుకలు



కడప – మేజర్ న్యూస్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ శివాజీ ఫణింద్ర ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ తోట రవికుమార్ గారి సూచనల మేరకు ప్రముఖ అంబేద్కర్ వాది, ప్రజా నాయకుడు, మానవతావాది, దళిత పోరాటాలలో ముందుండే వ్యక్తి సమతా సైనిక్ దళ్ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం వెంకటస్వామికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, కడప జిల్లా తరపున 71వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కడప జిల్లా అధ్యక్షులు ఎట్టి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మందపల్లి రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు గంగనపల్లి నరసింహులు, అలాగే జిల్లా లీగల్ కమిటీ అధ్యక్షులు ఎం రక్త కిషోర్, జిల్లా జనరల్ సెక్రెటరీ దేవరపల్లి సునీల్ కుమార్, రిపబ్లికేం పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు డాక్టర్ ఎం వెంకటస్వామి జరుపుకోవాలని కోరారు. ఆర్.పి.ఐ పార్టీని కడప జిల్లాలో బలోపేతం చేయుటకు తను నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# గరుడ వాహనంపై విహరించిన శ్రీవారు



వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లెలోని కడప రోడ్డులో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ సంప్రోక్షణ సహిత కుంభాభిషేకం ఉత్సవా ల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గ్రామోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించామని ఆల య ఈఓ విశ్వనాథ రెడ్డి, వేంపల్లె గ్రామ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా వేంపల్లె పట్టణ పురవీధుల్లో గరుడ వాహనంపై శ్రీవారు విహరిస్తూ భక్తులకు దర్శన మిచ్చారన్నారు. పట్టణ పురవీధుల్లో భక్తులు కొబ్బరికాయ సమర్పించి హారతులు పట్టారు. వేంపల్లె గ్రామ పంచా యతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్ ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ ఉత్సవాలు ఘనంగా ముగి శాయని తెలిపారు. కార్యక్రమంలో వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీని వాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్య దర్శి రాచినేని వేణుగోపాల్, ఆలయ మాజీ ఛైర్మన్ ఆరుషేర్ల రంగయ్య, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారన్నారు.

# రేషన్ వికలాంగులకు ఇంటి వద్దనే అందించాలి : ఆర్డీవో




దువ్వూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన దువ్వూరు లోని రెండు ప్రభుత్వ చౌక దుకాణాలను జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సాయి శ్రీ తనిఖీ చేశారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరు లోని 32, 34 దుకాణాలను ఆర్డిఓ సాయి శ్రీ తహసిల్దార్ అక్బల్ భాషతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందించాలని డీలర్లకు సూచించారు. ధరల్లో, తూకాల్లో వ్యత్యాసం లేకుండా చూడాలన్నారు. 65 ఏళ్ల వయసు పైబడిన వారికి, వికలాంగులకు రేషన్ ఇంటి వద్దకే వెళ్ళి ప్రణాళికా బద్ధంగా వేగంగా పంపిణీ చేయాలని ఆమె కోరారు. ప్రభుత్వ ధరలకు మాత్రమే పంపిణీ చేయాలి అని ఆదేశాలు జారీ చేసివున్నారు. కార్యక్రమంలో తహశీలద్దారు అక్బల్ భాషా, ఆర్ఐ జాన్సన్ , గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పంచనదిక్షేత్రంలో..శ్రీ మృత్యుంజయస్వామి

## పురాతన ఆలయంలో విగ్రహం గుర్తింపు

## చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్

వల్లూరు మేజర్ న్యూస్ రెండవ దక్షిణ కాశీగా పేరుగాంచిన పంచనది పుణ్యక్షేత్రం అతి సమీపంలో శ్రీ మృత్యుంజయ స్వామి విగ్రహంఉండటాన్నిగుర్తించినట్లు మైదుకూరు కు చెందిన రచయిత చరిత్రకారుడు భొమిశెట్టి రమేష్ తెలిపారు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం కొండ నుంచి ఖాజీపేట కు వెళ్లే దారిలో చింతలపత్తూరుకు సమీపంలో ఓ దుర్గా గుడి ఉండేది అన్నారు ఈ గుడి ప్రాంగణంలో బహిర్గతంగా సుమారు15 ఏళ్ల క్రితం ఒక శివుని విగ్రహం పానపట్టం ఉండేవని తెలిపారు వాటిని పుష్పగిరి ప్రాంతానికి చెందిన కురుమద్ది రమణమూర్తి గ్రామస్తులతో కలిసి కట్టెపుల్లలు తెచ్చుకోవడానికి వెళ్లిన సమయంలో ఈ విగ్రహాన్ని కనుగొనడం జరిగిందన్నారు శివలింగ ఆకారంలో ఉన్న ఈపాన పట్టంశ్రీ వైద్యనాథేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉండే పాతాళ గణపతి ఆలయ ప్రాంగణంలోకి చేర్చి ఆ విగ్రహాన్ని అక్కడ ఉంచి శ్రీమృత్యుంజయ స్వామిగా నామకరణం చేయడం జరిగిందని వివరించారు దీనిపై మరింత పరిశోధనలు చేయనున్నట్లు తెలిపారు



# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

**ప్రభుత్వానికి అధికారం పట్టం కట్టిన రోజు జూన్ 4ను పండుగ**
**2029 ఎన్నికల్లో మళ్ళీ టిడిపి ప్రభుత్వమే అధికారంలోకి**
**మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కౌన్సిలర్**




**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రజలు నమ్మిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కూటమి ప్రభుత్వానికి అధికారం పట్టం కట్టిన రోజు జూన్ 4 ను పండుగ వాతావరణంలో టిడిపి శ్రేణులు జరుపుకుంటున్నాయని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, టిడిపి కౌన్సిలర్ షాహిదా లు అన్నారు. బుధవారం పట్టణంలోని జూనియర్ కాలేజీ నాలుగు రోడ్ల సర్కిల్లో బాణాసంచాల పేలుస్తూ సైకోపాలనుకు అంతం పలికిన రోజు అని, ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టిన రోజు అని కేక్ కట్ చేసి నాయకులకు కార్య కర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఏవైతే హామీలు ఇచ్చారో హామీలన్నిటిని కూటమి ప్రభుత్వం నెరవేర్చు కుంటూ వస్తుందన్నారు. చెప్పిన మాట ప్రకారం పెన్షన్లు పెంచారన్నారు. ఆగస్టు 15న ఉచిత బస్సు సౌకర్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. 2029లో జరిగే ఎన్నికల్లో మళ్ళీ టిడిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. వైకాపా ప్రభుత్వంలో నా సురకంమద్యం ఏరులై పారిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రైవేటు కంపెనీలకు ఇచ్చి మంచి మద్యాన్ని తక్కువ ధరలకే అందించడం జరుగుతుందన్నారు. ఇక జీవితంలో జగన్ మోహన్ రెడ్డిని నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు.ఈ కార్యక్రమంలో తూగుట్ల సిద్ధారెడ్డి, సిద్దయ్య,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వస్తు సేవా పన్నుల రిజిస్ట్రేషన్లను విస్తరించండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**




**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** జిల్లాలో వస్తు సేవా పన్నుల నమోదులను విస్తరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూరతాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు రూం హాల్లో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడుతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జీఎస్టీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వస్తు సేవల పన్నుల నమోదులను విస్తరించాలని జీఎస్టీ అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్, వివిధ శాఖల సమన్వయంతో వస్తు సేవల పన్నుల రిజిస్ట్రేషన్ లను విస్తరించాలని ఆదేశించారు. ప్రొఫెషనల్ టాక్స్ పన్నులను డిమాండ్ మేరకు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో పరిశ్రమలు, కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తలు అందరూ జీఎస్టీ పన్నుల పరిధిలోకి వచ్చేలా చూడాలన్నారు.జిల్లాలో వసూలు అవుతున్న జీఎస్టీ పన్నుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ జాయింట్ కమిషనర్ కల్పన, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ అధికారులు సునీత,అనిత,రాజా నరసింహా రెడ్డి, కలెక్టరేట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జెఇఈ అడ్వాన్స్ 2025 ఫలితాలల్లో నారాయణ, శ్రీ చైతన్య మోసపూరిత ప్రకటనల పై చర్యలు తీసుకోవాలి

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** తప్పుడు ప్రకటనలతో విద్యార్థుల తల్లిదండ్రులను దగా చేస్తున్న మంత్రి నారాయణను మంత్రివర్గం నుండి తొలగించాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావ్యవస్థలో నీచ సంస్కృతిని పెంచుతున్న శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థలను బహిష్కరించాలన్నారు. చైతన్య, నారాయణ విద్యాసంస్థలు డొల్లతనం బయట పడిందన్నారు. ఒకే ఫలితాలను రెండు విద్యాసంస్థలు ఎలా ప్రకటించుకుంటాయన్నారు. జెఇఈ అడ్వాన్స్ 2025 ఫలితలాల్లో జాతీయ స్థాయిలో మజీద్ హుస్సేన్(హ. న. 251134112) 3 వ ర్యాంకు, అక్షంత్(హ. న. 254065055) అనే విద్యార్థి కి 6 వ ర్యాంకు రాగ నారాయణ, శ్రీ చైతన్య మోసపురితంగా మంగళవారం నాడు పత్రిక ప్రకటనాలల్లో మొదటి పేజీల్లోనే ఇద్దరు విద్యార్థులను తమ కళాశాలల్లో చదివినట్లుగా చెయించుకోవడం నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల నీచ సంస్కృతి బయట పడిందని ఆర్ ఎస్ ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ తెలిపారు. విద్యనే వ్యాపారంగా, ఎలాంటి నైతికత




లేకుండా, తమ విద్యా వ్యాపారం కోసం అడ్డా దారులు వెళ్తున్నరన్నారు... రాష్ట్రం ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వమే దోషిగా నిలబడాల్సి వస్తుందని అన్నారు ఎందుకంటె నారాయణ విద్యాసంస్థల అధిపతే మంత్రిగా వున్నారు కాబట్టి, ప్రజల్లోకి దీని పై విస్తృతంగా చర్చ పెడతామని, తల్లిదండ్రులు గమనించి నీచ సంస్కృతిని నేర్పుతున్న శ్రీ చైతన్య నారాయణ విద్యా సంస్థలను బహిష్కరించాలని పిలుపునిస్తున్నామన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు ఎల్లప్పుడూ అందించడమే మా లక్ష్యం

**వైద్యాధికారులు డాక్టర్ శైలజ, సాయితేజ**



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలం లోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణ ప్రాంతాల్లో ని ప్రజలకు ప్రభుత్వ వైద్యాధి కారులు డాక్టర్ శైలజ పిలుపు ఇచ్చారు. ఈసందర్భంగా కలసపాడులో క్షయ వ్యాధితో బాధపడుతున్న ప్రజలకు అవసరమైన మందులు, పరీక్షించే పరికరాలు అందుబాటు లో ఉన్నాయని క్షయ వ్యాధితో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే మందులు పరీక్షించే పరికరాలు అందుబాటు లో ఉన్నాయని వైద్య అధికారులు తెలియా జేశారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ విద్యార్థులు అంటే అంత చిన్న చూపా


**తెలంగాణ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి**
**ఏపీ స్వేరోస్ అధికార ప్రతినిధి ఓబులేసు**



**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించే ఎస్సీ విద్యార్థుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ఎస్సీ గురుకులాల కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఏపీ స్వేరోస్ ఇంటర్నే షనల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి.ఓబులేసు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మధ్య కాలంలో తెలంగాణ గురుకులాల కార్యదర్శి కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ గురుకులాల్లో చది వే విద్యార్థులు అంత ఉన్నత కుటుంబాల నుం చి వచ్చిన వారు కాదని వారు బాత్రూములు కడగడం ఇతర పనులు చేసుకోవ డం తప్పులేదు అని వ్యాఖ్యానించడం అత్యంత దారుణమన్నారు, పూర్వ విద్యార్థిగా కార్యదర్శి చేసిన ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు, బాధ్యత యుత మైన పదవిలో ఉండి గురుకులాల కార్యదర్శి విద్యార్థుల పట్ల ఇలా అవమానరీతిలో కుల వివక్ష పూరితవ్యాఖ్యలు చేయడం ఏమిటని ప్రశ్నించారు, పేద పిల్లలు గురుకుల పాఠశాలలకు వెళ్ళేది విద్యను అభ్యసించేదానికే తప్ప మరుగుదొడ్లు కడగడానికి కాదన్నారు, గురుకులానికి అందించే నిధులు సబ్ప్లాన్ కింద ఏడాదికి 20 వేల కోట్ల బడ్జెట్లో ఉందన్నారు, ఆ నిధులతో విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలి తప్ప ఇలాంటి కుల వివక్ష వ్యాఖ్యలు చేసిన కార్యదర్శుని సస్పెండ్ చేసి భవిష్యత్తులో ఎవరు ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా తిరిగి ఈ ఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు, గురుకులాల విద్యార్థుల పట్ల ఎవరు వివక్ష చూపిన ఉపేక్షించబోమని పూర్వ విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు

**కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి**
**వెన్నుపోటు దినం పోరులో - వైయస్సార్సీపి నాయకులు**



**కమలాపురం, మేజర్‌న్యూస్:** అపద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి ప్రజలకు సంక్షేమం అందించాలని వైయస్సార్సీపి కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పోచంరెడ్డి నరేన్ రామానుజులరెడ్డి, రాష్ట్ర వైసీపీ నాయకులు కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మలు అన్నారు, వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4న వెన్నుపోటు దినంగా కమలాపురంలో వైసిపి శ్రేణులతో కలిసి మంగళవారం గిడ్డంగి వీధి నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన వైసిపి నాయకులు, అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న ఎన్నికలకు ముందు ఇచ్చిన ఎన్నో వాగ్దానాలలో ఒక్కటైనా అమలుపరిచారా అని అన్నారు, అధికారం కోసం కూటమి అంటూ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లోకేష్ లు ప్రజల కోసం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అలాగే సంక్షేమ పథకాలు ఎన్నో అందిస్తామని అబద్ధపు హామీలన్నీ ఇచ్చి ఈరోజుకి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న సూపర్ సిక్స్ పథకాలు ఎందుకు అమలు పరచలేకపోతున్నారని ప్రశ్నించారు, స్త్రీలకు ఉచిత బస్సు, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అమ్మ ఒడి, మహిళలకు నెలకు 1500, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచిత గ్యాస్ ఇవన్నీ ఎప్పుడు అమలుపరుస్తారని అన్నారు, రైతుల అభివృద్ధికి తోడ్పడతామని చెప్పి రైతులకు కూడా మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందన్నారు, రాష్ట్ర ప్రజలకు మేలు చెయ్యకపోగా రాష్ట్రంలో రెడ్ బుక్ అరాచక పాలన నడుపుతున్నారని తెలిపారు, ప్రజలంతా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని తెలిపారు, కరోనా టైం లో కూడా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి తగ్గుతుందన్నారు, రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి వెన్నంటి ఉంటారని దానికి నిదర్శనం వైయస్సార్సీపి రాష్ట్ర కార్యాలయం ఆహ్వానం మేరకు రాష్ట్రంలో ప్రతిచోట వెన్నుపోటు దినం పోరులో కదం తొక్కిన ప్రజలు అన్నారు, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకం అందించాలని ప్రజలకు మేలు చేయాలని ప్రజల కొరకు వైయస్సార్సీపి జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారన్నారు, ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసులురెడ్డి, మాజీ జెడ్పిటిసి అబ్బిరెడ్డి వీరారెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఇందిరెడ్డి శంకర్ రెడ్డి, జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు ఉత్తమారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ ఇస్మాయిల్, నాగరాజా ఆచారి, మార్పురి మస్తానయ్య,మద్రి సుబ్బన్న స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

## డీఐఈపీసీ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

## పరిశ్రమలకు రాయితీల కింద రూ 17.73 లక్షల మేర రాయితీలు

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు.

పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు.పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-27 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 18 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ 1.68 కోట్ల రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా.. ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రూ 17.73 లక్షల మేర రాయితీల మంజూరు ఆమోదం తెలిపారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.



**ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ..**

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఎం శ్రీనివాసమూర్తి, మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ రామ కృష్ణా రెడ్డి,జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు,సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,డి ఐ ఎ జిల్లా కోఆర్డినేటర్ ఎస్వి రమణ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, డిడిఆర్ఎఫ్ అధికారులు,డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు,ఏపీఐఐసీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ గ్రిడ్ పనులను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల మున్సిపాలిటీకి తాగునీరందించే వాటర్ గ్రిడ్ పనులను జూన్ చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. పులివెందుల నియోజకవర్గంలో తాగునీటి అవసరాలను తీర్చే ఏర్పాట్లపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జూన్ నెల చివరి నాటికి పులివెందుల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా.. పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసేలా దృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ఇంకా ఏవైనా అవసరం అయితే ప్రతిపాదనలను అందజేసి.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. కాగా కేంద్ర జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా.. రూ.480 కోట్ల వ్యయంతో చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా.. పులివెందుల నియోజకవర్గంలో 109 గ్రామ పంచాయతీలలోని 299 గ్రామాలలోని రెండు లక్షల యాభై వేల మంది జనాభాకు 100 ఎల్పీసీడీల మంచి నీటిని నిరంతరాయముగా అందించుటకు వాటర్ గ్రిడ్ పనులు మంజూరు చేయడం జరిగింది. ఇందు లో 183 ఓహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణము, 2 వేల కిలోమీటర్ల మేర పైప్ లైన్ వేయడం ద్వారా ఇంటింటికి పార్నపల్లె నీటిని కుళాయి కనెక్షన్ ద్వారా తాగునీటిని అందించనుంది. కాగా ఈ పనులను జూన్ మాసం చివరి నాటికి పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించండి..**

అలాగే.. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని.. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జల్ జీవన్ మిషన్ డిప్యూటీ సెక్రెటరీ నవనీత్ ఉపాధ్యాయ, టెక్నీకల్ ఆఫీసర్ ముఖేష్ మెగ్వాల్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ ఈ ఏడు కొండలు, ఈఈ విజయ్ భాస్కర్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యాలక్ష్మి, సంబందిత అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో.. బక్రీద్ పండుగ జరుపుకోవాలి

## శాంతి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి





కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ ఆచారాల వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకుని, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. త్వరలో జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వివిధ శాఖల అధికారులు, అన్ని మతాల మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక అయిన కడప జిల్లాలో బక్రీద్ పండుగ ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అన్ని మతాల సంబంధించి ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ముఖ్యంగా జంతువధ శాలల వద్ద ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలన్నారు. ఎలాంటి మతపరమైన, సున్నితమైన అంశాలను సూక్ష్మ దృష్టిలో చూడకుండా.. అన్ని మతాల ప్రజలు సహనం, సంయమనంతో సంతోషంగా పంప్రదయాలను గౌరవించుకుంటూ బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం అతి వేగవంతంగా తపుడు సమాచారం సోషల్ మీడియా ద్వారా స్ప్రెడ్ అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్న యువతను కూడా కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే.. అన్ని మతాల చెందిన యువకులకు బక్రీద్ పండుగ నిర్వహణ, సంప్రదాయాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. స్లాటర్ హౌస్ ల వద్ద శానిటేషన్, మంచినీటి సరఫరా చేయాలని, అలాగే అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్, రెవిన్యూ యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి మండలంలో కూడా పీఎస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి.. సంబందిత పంచాయతీ, రెవెన్యూ, పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఎలాంటి ఘటనలు జరగకుండా గట్టి భద్రత...**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ సందర్భంగా ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లను చేస్తామని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యాత్మక స్లాటర్ హౌస్ ల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్లాటర్ హౌస్ కు వెళ్లే జీవాలు తప్పక పశుసంవర్ధక శాఖ అధికారి ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగను ఇతరులకు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సంతోషంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ వారు ప్రచురించిన "ఆవులు, దూడలు, ఒంటెల వధ.. చట్ట రీత్యా నేరం" అనే పోస్టర్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు సంబందిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జమ్మలమడుగు, బద్వేల్ ఆర్డివో లు సాయిశ్రీ, చంద్రమోహన్, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి హిదాయతుల్లా, డిపివో రాజ్యలక్ష్మి, రెవిన్యూ, పోలీస్, విద్య ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక శాఖ, పంచాయతీ శాఖ, ఫైర్ శాఖ అధికారులు జిల్లా అధికారులు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతాల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పిల్లల కోసం సతి ప్రచార పత్రం అమలు కార్యక్రమము

కడప లీగల్ - మేజర్‌న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ కడప నగరం చిన్న చౌకులో గల దండోరా కాలనీ నందు "నిరుపేద పిల్లల కోసం సతి ప్రచార పత్రం అమలు - ఆధార్ కోసం సర్వే మరియు ట్రాకింగ్, సమగ్ర చేరికకు ప్రాప్యత అనే అంశంపై సర్వే కార్యక్రమము నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద పిల్లల కోసం సతి ప్రచార పత్రం అమలు - ఆధార్ కోసం సర్వే మరియు ట్రాకింగ్ మరియు సమగ్ర చేరికకు ప్రాప్యత, ఆధార్ నమోదు, న్యాయసహాయము మరియు సంక్షేమ పథకాలు మొదలు అంశాలపై సర్వే నిర్వహిస్తున్నాము సద్వినియోగం చేసుకోవాలి, ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా పానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, సంబంధిత అధికారులు పాల్గొంటున్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది ఆయవారప్ప, పారా లీగల్ వాలంటరీ ఈశ్వరయ్య, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు మరియు పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 5 నుంచి ఉపాధ్యాయులు విధులకు హాజరు కావాలి

కడప ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ : జిల్లాలోని ఉపాధ్యాయులు నేడు 5 తేదీ నుంచి తమ విధులకు హాజరు కావాలని ఉప విద్యాశాఖాధికా రులు, మండల విద్యాశాఖా ధికారులు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు జిల్లా లోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు వేసవి సెలవులు రాష్ట్ర సిలబస్ ను అనుసరించి గత ఏప్రిల్ 24 నుండి ఈ నెల జూన్ 11తేదీవరకు వరకు ఆదేశాలు జారీచేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి పాఠశాలలు ఈనెల 12 వతేదీ (గురువారం) తిరిగి తెరవబడతాయని తెలిపారు. మేనేజ్మెంట్ లేదా కేడర్ తో సంబం దం లేకుండా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరూ నేడు 05 తేదీ లోపు పాఠశాల సంసిద్ధతా కార్యకలాపాలు, సన్నాహక కార్యకలాపాలు ఏర్పాట్లకోసం తప్పకుండా పాఠశాలలకు వెళ్ళాలన్నారు.కావున పర్యవేక్షణా ధికారులు అందరూ పై ఆదేశాలను పాటిస్తూ నేడు విధులకు అందరూ హాజరయ్యేలా ఆదేశాల ఇచ్చామని తెలిపారు.